Visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

గురువారం, 27 జూన్ 2024

పేజీలు : 04

## ఎల్లారెడ్డిలో మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ



ఎల్లారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 26

ఎల్లారెడ్డి పట్టణంలో మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా పై బుధవారం ర్యాలీ నిర్వహించినట్లు డిఎస్పి శ్రీనివాస్, మరియు ఎక్సైజ్ సీఐ హైమద్ మరియు పట్టణ సిఐ, ఎస్సై, పోలీసులు ఉదయం 10 గంటలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు అవగాహన సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ కోసం తీసుకోవలసిన అంశాల గురించి వివరించారు. వీటి వల్ల కలిగే నష్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అవసరం ఉందని ప్రజలకు వివరించారు.



## రైతులు వ్యవసాయరంగంతో పాటు వివిధ రంగాలపై దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూన్ 26

రైతులు వ్యవసాయంతో వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలని, అప్పుడే రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాలపై వివిధ అనుబంధ రంగాలకు సంస్థలపై ద్వారా రైతులు పరిపుష్టిగా పథకాలు అమలు చేస్తూ సబ్సిడీ అందిస్తున్నారన్నారు. అందించి రైతులకు వితౌధికంగా చేయూత ఇవ్వాలని ఆయన సూచించారు. సాంకేతిక సలహాలు శాసన పరిశోధన ఫలాలు అందిస్తూ అవగాహన కలిగిస్తున్న రైతులు వాటిని ఉపయోగించుకునే విధంగా సంపద పెంపొందించేందుకు వితౌధికంగా సహకరించాలని ఆయన అన్నారు. పాల ఉత్పత్తి పశుసంపద పెరగాలంటే నాణ్యమైన మేలు జాతి పాడి జాతి పశువులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కోళ్ల పరిశ్రమ చేపల పెంపకం ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వాటిపై రైతులు దృష్టి సారించి వాటిదారు లబ్ధి పొందాలని ఆయన సూచించారు. అంతేకాకుండా రైతులు కేవలం వ్యవసాయమే కాకుండా ఇతర రంగాలపై దృష్టి సారించి బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను పొందాలని అందుకు బ్యాంక్స్ బ్యాంకులు రైతుల పట్ల సానుకూలంగా స్పందించాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఉద్యానవన శాఖ మత్స్యశాఖ విజయ డైరీ పరిశ్రమలు శాఖ నాబార్డ్ తదితర సంస్థల తమ ఉత్పత్తులను పరికరాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రైవేటు విత్తనాలు ఎరువుల కంపెనీలు వ్యవసాయ పరికరాలు ట్రాక్టర్ స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. జాతీయ మాంస పరిశోధన సంస్థ డైరెక్టర్ బబుదే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో నిర్వహిస్తుందని సహకరిస్తుందని ఆయన అన్నారు. జంతు వ్యక్తపదార్థాల నిర్వహణ సాంకేతికతలపై ఔత్సాహికులకు ప్రోత్సహిస్తూ శిక్షణ ఇస్తున్నామన్నారు. తెలంగాణలో మాంసానికి మంచి డిమాండ్ ఉందని ఆ దిశగా రైతులు గొర్రెలు కోళ్లు చేపలు పెంపకపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీల్ శరత్ చంద్ర కోరుట్ల పశుసంవర్ధక, పశు వైద్యశాల డీన్ కళాశాల అసోసియేట్ శ్రీనివాస్, నిన్నరమై ప్రిన్సిపాల్ సైంటిస్ట్ బస్వారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సింహరావు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ నందకుమారి కళాశాల విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అధిక ఫీజు వసూల్ పై ఎంఈఓ కు ఫిర్యాదు.

ఎడపల్లి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ స్కూల్ అధిక ఫీజు వసూల్ పై విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఎంఈఓ రామారావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన మల్కయ్య తన ఇద్దరు పిల్లలను స్థానికంగా ఓ పాఠశాలలో నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు చదివించి స్కూల్ ఫీజు చెల్లించాడు. పై తరగతి లకు చదివించడానికి ఆర్థిక స్తోమత లేక, ప్రభుత్వ స్కూలులో చదివిస్తానని టి.సి, బోనఫైడ్ ఇవ్వాలని కోరాడు. సదరు కరస్పాండెంట్ కరోనా కాలంనాటి ఫీజు 7500 చెల్లిస్తేనే టిసి, బోనఫైడ్ ఇస్తానని తెలిపారని దీనిపై ఎం ఈ ఓ న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎంఈఓ రామారావు ఏదైనా ప్రైవేట్ పాఠశాల స్కూల్ యాజమాన్యం అధిక ఫీజు వసూలు చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఫిర్యాదును పరిశీలించి కరస్పాండెంట్ తో మాట్లాడి టిసి బోనఫైడ్ ఇప్పిస్తానని కంగారు పడవద్దని ఆయన తెలియజేశారు.



## ఉపాధ్యాయుల బదిలీలలో ఏలాంటి అవకతవగలకు తావివ్వకూడదు. తపస్ అధ్యక్షులు రాఘవరెడ్డి

కామారెడ్డి, సూర్య మెజార్ న్యూస్, జూన్ 26

కామారెడ్డి జిల్లాలో ఎస్జిటి ఉపాధ్యాయుల కేడర్లలో జరగబోయే బదిలీలలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సజావుగా బదిలీలు జరిగే విధంగా చూడాలని తపస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు రాఘవరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలలో పారదర్శకత ఉండాలని ఏలాంటి అవకాశాలకు చోటు ఇవ్వకుండా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకొని ఈ బదిలీలను సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా వివిధ సబ్జెక్టులో మిగిలిన స్కూల్ అసిస్టెంట్లు పిఎస్ హెచ్ఎం పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సూచన చేయా లని విద్యాశాఖ అధికారి రాజు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయుల పట్ల చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# యువత పెడదారి పట్టకూడదు

## గంజాయి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి : జిల్లా ఎస్పీ సింధు శర్మ



కామారెడ్డి, మేజర్ న్యూస్ జూన్, జూన్ 26

సమాజంలో యువత పెడదారిన పట్టకుండా ప్రతి ఒక్కరు సామాజిక దృక్పథంతో భాగంగా గంజాయి, డ్రగ్స్ లాంటి పదార్థాలు వాడితే తమకు సమాచారం ఇవ్వాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి లు అన్నారు. బుధవారం గంజాయి వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటు వంటి మెషిన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా మాదకధర్వ్యాలకు వ్యతిరేకంగా కామారెడ్డిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ., డ్రగ్ నియంత్రణలు అరికట్టాలని సంతకాల సేకరణ చేపట్టి మత్తుపదార్థాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని పీలుస్తున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గించాలని మత్తు పదార్థాల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజు రోజుకు సమాజంలో చిన్న పెద్ద తేడా లేకుండా డ్రగ్స్ కు బానిసలుగా మారి జీవితాన్ని ముగిపాలు చేస్తున్నారని గంజాయి అనేది మానవ మనుగడకు ముప్పు కలుగుతుందని గంజాయితోపాటు కుటుంబాలే చిత్రమవుతున్నాయి అన్నారు. గంజాయితో అనేక అనర్థాలు ఎదురవుతాయి అని గంజాయితో రోగ నిరోధక శక్తి సైతం దెబ్బతింటుందని జీర్ణ వ్యవస్థ సరిగా పనిచేయకుండా ఉండే కాలేయం రక్తనాళాలు విపరీత్తులు పై ప్రభావం చూపుతాయి అన్నారు. గంజాయితో పాటు జ్ఞాపకశక్తి క్షీణించడంతోపాటు ఏకాగ్రత కోల్పోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ పరివర్తన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గంజాయిని నిర్మూలనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డ్రెస్ కు దూరంగా ఉండాలని ఎవరైనా మాదకద్రవ్యాలు స్వీకరించిన రవాణా చేసిన విగ్రహాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ అలవాటు పడి గంజాయి మత్తులో యువత చెడు మార్గంలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి ఆయుర్వేద కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోష కరమన్నారు. గంజాయి వాడటంతో మానసికంగా దెబ్బతిని ఆత్మహత్యలకు యువత పాల్పడుతున్నారు అన్నారు. యువతను గంజాయి మత్తు నుండి పూర్తిగా నిర్దేశించాలన్న లక్ష్యంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ అధికారి బావయ్య మిషన్ పరివర్తన కమిటీ ఎడ్యుకేటర్ శ్రీకాంత్ రెడ్డి సుమన్ డిఎస్పి నాగేశ్వరరావు సిఐలు రెడ్డి రామన్ చంద్రశేఖర్ రెడ్డి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్స్ నరేష్ ఎక్సైజ్ అధికారులు ఐసిడిఎస్ అధికారులు ఎస్ఐలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉపాధ్యాయులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ ఇచ్చిన పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్ విజయ వంతం.

## ఏబివిపి నాయకులు జాషువా. వంశీ..!



ఎల్లారెడ్డి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్లారెడ్డి పట్టణకేంద్రంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది. పలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాయి. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు, జాషువా, డిగ్రీ కాలేజ్ అధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ., రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫీజు నియంత్రణ చట్టంవెంటనే అమలు చేయాలని అన్నారు. వారు మాట్లాడుతూ నిభందనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. వెంటనే డీఈవో, మండల విద్యాశాఖ, అధికారులను నియమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ స్కావెంజర్లను నియమించాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జాషువా, ఏబీవీపీ డిగ్రీ కాలేజ్ ప్రెసిడెంట్ వంశీ డిగ్రీ కాలేజ్ వైస్ ప్రెసిడెంట్ సాయి శంకు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటు పాఠశాలలలో ఫీజులను అరికట్టాలి : ఏబీవీపీ

బిక్కనూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

ప్రైవేటు స్కూల్ లలో ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఏబీవీపీ జిల్లా నాయకుడు గంధం సంజయ్ అన్నారు. బుధవారం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలలో అక్రమంగా ఫీజులు వసూలు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు విద్యాసంస్థల బందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల అనుమతులను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలలలో అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో అవకతవకలు జరగకుండా చూడాలని అన్నారు. అంతకు ముందు విద్యాసంస్థల బందులో భాగంగా తెరచి ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సమీర్ ఖాన్, శివకృష్ణ, చందు, దత్తాత్రేయ, యోగేష్, నరేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం..

## బిచ్కుంద సీఐ జగడం నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల ర్యాలీ

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 26

అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బిచ్కుంద సీఐ జగడం నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సహచర పోలీసు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ జగడం నరేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ జీవిత ఆశయ సాధనలో భాగంగా శ్రద్ధతోను లక్ష్యంతోను ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని మత్తు పదార్థాలకు బానిస కాకుండా ప్రతి ఒక్కరు తమ జీవితాలను ఆనందమయంగా గడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బిచ్కుంద సీఐ జగడం నరేష్ తో పాటు ఎస్సై మోహన్ రెడ్డి పోలీసు సిబ్బంది మరియు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# కామారెడ్డి గంగపుత్ర సంఘం అధ్యక్షులుగా కొరుపల మహేందర్

కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, జూన్ 26

జిల్లా కేంద్రంలోని గంగపుత్ర సంఘం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన సంఘాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సంవత్సరం గంగపుత్ర సంఘం ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన గంగపుత్ర సంఘ అధ్యక్షులుగా కొరుపల మహేందర్ ను ఏకగ్రీవంగా గంగపుత్రులు ఏనుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పాక నారాయణ కార్యదర్శిగా కొరుపల సురేష్ డైరెక్టర్లుగా కాచాపురం ఎల్లయ్య దువ్వల సత్య ప్రకాష్ పంపారి విష్ణుప్రసాద్ లాలి రాజు దువ్వల శ్రీనివాస్ దువ్వల రవికాంత్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం గంగపుత్రులు అందరు ఏకంగా ఉండాలని వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు కొరుపాల మహేందర్ మాట్లాడుతూ గంగపుత్రుల అభివృద్ధి కొరకు ధనవంతు పాత్ర ఎల్లవేళలా ముందుండి ఏ సమస్య వచ్చిన ప్రభుత్వంతో చర్చించి గంగపుత్రుల సమస్యలను పట్ల సానుకూలంగా స్పందిస్తామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సభ్యులు సీనియర్ సీనియర్ సభ్యులు మాజీ అధ్యక్షులు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.





## డెంగ్యూతో మండలంలో కలకలం

లింగంపేట్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట్ మండల కేంద్రంలో బుధవారం ఓ యువకుడికి డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు మండలంలో కలకలం రేగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన పోకల సాయి కృష్ణ ప్రసాద్ గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు లింగంపేటలోని ఓ ప్రైవేట్ ల్యాబ్ లో రక్త పరీక్ష చేయించుకోగా డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. లింగంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నట్లు తెలిసింది.డెంగ్యూ కేసు నమోదు కావడంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారని సమాచారం.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

సదాశివనగర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం బంధుకు పిలుపు విజయవంతమై%శీ%దని మండల ఏబీవీపీ కన్వీనర్ వడ్ల శ్రీరామ్ తెలిపారు. మండలంలో పాఠశాలు స్వచ్ఛందంగా మూసివేశారు. మండలంలోని నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యాలు డబ్బే ధనార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా ఫీజులు పెంచుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## పాఠశాలను బందు చేయిస్తున్న ఏబీవీపీ నాయకులు

లింగంపేట్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల అక్రమ ఫీజులను అరికకడుతు మౌలిక వసతులు కల్పించాలని బుధవారం ఏబీవీపీ బందుకు పిలుపునిచ్చింది. పాఠశాలల బందు ప్రశాంతంగా కొనసాగినప్పటికీ మండలంలోని కొన్ని పాఠశాలలు తెరిచి ఉంచడంతో ఏబీవీపీ నాయకుడు నవీన్ ఆధ్వర్యంలో పాఠశాలలను మూసి వేయించి మీ కోసమే ఈ బంద్ చేపట్టామని విద్యార్థులను ఇంటికి పంపారు.ఏబీవీపీ నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని పాఠశాలల బంద్ ప్రశాంతంగా ముగిసింది.



## పెండింగ్ కేసులను పరిష్కరించాలి : ఎస్పి సింధు శర్మ

ఎల్లారెడ్డి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో గల పెండింగ్ కేసులను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి డి.ఎస్.పి కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో చోరీలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, డి.ఎస్.పి శ్రీనివాసులు, సిఐలు రవీందర్ నాయక్, సంతోష్ కుమార్, ఎస్ఐలు మహేష్, రాజు, చైతన్య కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆగని ఇసుక దందా.

రుద్రూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

తెలంగాణలో ప్రభుత్వాలు మారినా ఇసుక దందా ఆగడం లేదు. క్షేత్ర స్థాయిలో వేళ్లూనుకుపోయిన మాఫియా.. దర్జాగా దౌర్జన్యానికి పాల్పడుతోంది. నిజామాబాద్ జిల్లాలో అటు సాలురా, ఇటు బోధన్ మండలాల్లోని మంజీరా నుండి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అధికారులు ఇసుకాసురులపై కఠిన చర్యలు తీసుకోక పోవడంతో రెచ్చిపోతున్నారు. అక్రమ రవాణాతో జేబులు నింపుకొంటూ అడ్డొచ్చినవారిపై దాడులకు పాల్పడుతున్నారు. నిత్యం ట్రాక్టర్లలో, టిప్పర్లలో టన్నుల కొద్దీ ఇసుక తరలిస్తుండటంతో ఆందోళన కలిగిస్తోంది. పోలీసు, రెవెన్యూ అధికారుల ఉదాసీనతకు తోడు, స్థానిక నాయకుల అండతో దందా కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.





## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.




ఎడపల్లి,జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

బుధవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే పాఠశాల నుండి గాంధీ చౌరస్తా వరకు విద్యార్థినీ, విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేపట్టారు, గాంధీ చౌరస్తాలో మనహరం నిర్వహించిన అనంతరం పాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు, ఈ సందర్భంగా వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు బోధన్ ఏసీపీ గారి సూచనలతో బోధన్ రూరల్ సీఐ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోసెఫ్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది బింరావ్, లాల్ జి, సాయికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దండోరా రథతోత్సవాలకు గ్రామ గ్రామాల నుండి తరలిరండి



కోటగిరి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

కోటగిరి మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు జులై 7న దండోరా రథోత్సవాలు రవీంద్ర భారతిలో జరుగుతాయని ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామాన వేలాదిగా తరలి రావాలని కరపత్రాలను తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ మందుగల విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న , గౌరవ అధ్యక్షులు సంద్రపల్లి వెంకటయ్య ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని తెలిపినారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేగాం సాయిలు, బోధన్ డివిజన్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ సాయిలు, గ్రామ ఉద్యోగ సంఘాల నాయకుడు బుర్రల సాయన్న, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిఆర్సి ని అమలు చేయాలి : సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్




కామారెడ్డి అర్బన్, సూర్య మెజర్ న్యూస్, జూన్ 26

పిఆర్సిలో కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని, మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో చంద్రశేఖర్ తో పాటు భారీ ఎత్తున కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు కంగారం రాజనర్సు బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎస్ఎంఆర్ పిక్చర్ పద్ధతుల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న కార్మికుల పట్టణాలలో నగరాలలో ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరంగా శ్రమస్తూ మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జీవో ఆర్టీ నెంబర్ 60 63 లలో నిర్ణయించిన విధంగా అమలు చేయాలన్నారు .1037 లో ప్రతిపాదించిన మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సేవలు థర్డ్ పార్టీలకు అప్పజెప్పాలని నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్.ఎం.ఆర్ ఫిక్స్డ్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే తెలంగాణలో కూడా 21 వేతనం చెల్లించాలి కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు .ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని దహన సంస్కారాలకు 30000 రూపాయలు ఇవ్వాలని, వయసు వేరున అనారోగ్యానికి గురైన కార్మికులకు రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని వారి కుటుంబంలోని వారసులకు అదే ఉద్యోగం కల్పించాలని ఆదివారాలు పండుగ సెలవులు ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలని దీన్ని వాటర్ వర్క్స్ కార్మికులకు కూడా వర్తింపజేయాలన్నారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, దీపక్, కత్యాల ప్రభు, బాన్స్వాడ మున్సిపల్ అధ్యక్షుడు రాజు, బుజ్జిగాడు సాయిలు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జ్యోతి, విజయ్, ఎల్ బుధవా నరసవ్వ, కందారపు రాజమణి, బాన్సువాడ మున్సిపల్ నాయకులు రాజు, సాయిలు, కృష్ణ రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పోయిన సెల్ ఫోన్ లను తిరిగి అందించిన పోలీసులు

బిక్కనూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురి వ్యక్తులకు సంబంధించిన ఫోన్లు వివిధ కారణాల వల్ల పోగొట్టుకోవడంతో, బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సి ఈ ఐ ఆర్ విధానం ద్వారా గుర్తించి బాధితులైన కాసాల నర్సాగౌడ్, గంగుల భాస్కర్, చెరుకు రాజు, ప్రశాంత్, మహమ్మద్ అసిఫ్ లకు రికవరీ చేసిన ఫోన్లను సర్కిల్ ఇన్స్ పెక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోయిన సెల్ ఫోన్ లను అందించిన పోలీస్ సిబ్బందికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## వరునుడి కోసం రైతన్న ఎదురుచూపు

### వలస బాట పట్టిన కూలీలు

లింగంపేట్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

తొలకరి జల్లులతో మురిపించిన వర్షకాలం, వానాకాలం ప్రారంభమై 25 రోజులు గడుస్తున్నా వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.బోర్ల వద్ద రైతులు నాట్లు వేయాలన్న భయపడుతున్నారు.వర్షాలు ఎప్పుడు పడతాయోనని రైతులు ఎదురు చూస్తున్నారు. లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు అధిక శాతం వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు.వర్షాలు పడతాయని రైతులు ఎదురు చూస్తుంటే ఎండాకాలంలాగ ఎండలు దంచి కొడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేలలో కారు మబ్బులు వచ్చి రైతులను మురిపిస్తున్నాయి తప్ప వర్షాలు పడడం లేదని అన్నారు.వర్షాలు పడక పోవడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు, కూలీలు వలస బాట పట్టారు. కూలీలు,యువత వలస బాట పట్టకుండా గ్రామాల్లో ప్రభుత్వం ప్రతి ఒక్క కూలికి,యువతకు ఉపాధి పథంకంతో పనులు కల్పించాలన్నారు.



## సాందీపని డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో క్యాంపస్ జాబ్ మేళా.




కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 26

ఈనెల 28 తారీకు శుక్రవారం రోజు సాందీ పని డిగ్రీ కళాశాలలో ప్రముఖ కంపెనీలు అయినా నెట్ అంబిట్, హెటిరో, ఈ ఎం అర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్, జి వి కె ఎంటర్ప్రైజెస్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు, వరుణ్ గ్రూప్స్ వివిధ ఉద్యోగులపై జాబ్ మేలని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ నిర్వహించనున్నది. ఇట్టి ఉద్యోగులపై అర్హత గల విద్యార్థులు అనగా 2022, 2023, 2024, సంవత్సరాల లో డిగ్రీ పాసైన వారు దీనికి అర్హులు. కావున ఇట్టి అవకాశాన్ని కామారెడ్డి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సాందీపని విద్యాసంస్థల డైరెక్టర్ హరిస్మరణ రెడ్డి, ప్రిన్సిపల్ సాయిబాబా మనోజ్ కుమార్ టీపీవో గణేష్ తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. ఇంటర్వ్యూలకి వచ్చే అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా సర్టిఫికెట్లతో రావలసిందిగా అలాగే జిరాక్స్ కాపీస్ ని పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకొని జాబ్ మేళాకు హాజరు కావాలని వారు తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలకు హాజరు కాగలరని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యాసంస్థల డైరెక్టర్ హరిస్మరణ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల పిల్లలతో పోలీసుల ర్యాలీ

కోటగిరి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 26

కోటగిరి మండల కేంద్రంలో ఎస్సై జి. సందీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలతో కలిసి బుధవారం రోజున డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగింది.



## మైనార్టీ పాఠశాలలో బ్యాక్ లాక్
## ప్రవేశాలకై లక్కీ డ్రా

కోటగిరి, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్

కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ పాఠశాలలో ఓసి క్యాటగిరిలో 5వ తరగతి లో 02, 6వ తరగతి ఓసి క్యాటగిరిలో 02 మరియు ఏడవ తరగతిలో ఎస్సీ కేటగిరీలో 01, ఓసి క్యాటగిరిలో 01, 8వ తరగతిలో ఓసి క్యాటగిరీలో 02 వీటన్నింటికీ దరఖాస్తులు రాకపోవడంతో, ఖాళీగా ఉన్న సీట్లను విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు 28-06-2024 నాడు దరఖాస్తు చేసుకొని సీటు రాని వారికి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, అలాగే 9వ తరగతి, 10వ తరగతి, బ్యాక్ లాక్ ప్రవేశాలకు వీరికి మాత్రం పరీక్షల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమృతం శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

